
బయ్యారం: ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ బిందు


మరిపెడ: తండాధర్మారంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ అరుణ


కురవి: రాజోలు గ్రామంలో కూలీలను ఓట్లు అడుగుతున్న తోట లాలయ్య

# పలకరిస్తూ.. ఓట్లడుగుతూ..

- ఊరూరా హోరెత్తుతున్న బీఆర్‌ఎస్ ప్రచారం
- కవిత గెలుపే లక్ష్యంగా ఇంటింటికీ తిరుగుతున్న నేతలు

**పార్లమెంటు ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో ఆయా పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని హోరెతిస్తున్నారు. బీఆర్‌ఎస్ మానుకోట పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని ఆ పార్టీ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ, ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఐదు నెలలు దాటినా ఒక్క గ్యారెంటీని కూడా సరిగ్గా అమలు చేయలేదని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పదేళ్లలో రాష్ట్రానికి చేసిందేమీ లేదని, బీఆర్‌ఎస్ పార్టీయే తెలంగాణ రక్ష అని ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు.**

## అండగా నిలిచారు.. మళ్లీ గెలిపించండి..

*బీఆర్‌ఎస్ మానుకోట ఎంపీ అభ్యర్థి కవిత తరఫున ఆమె కూతురు ప్రచారం*

మహబూబాబాద్, మే 6 : మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలకు అమ్మ(కవిత) అండగా నిలిచారు.. పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ గెలిపించండని మాలోత్ మహతి(కవిత కూతురు), నయన్(కవిత కొడుకు) ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి కొండపల్లిగోపాల్‌రావు నగర్ కాలనీ, పలు కాలనీలు, ప్రధాన కూడళ్లు నెహ్రూ సెంటర్, శ్రీనివాససెంటర్, ఇందిరాగాంధీ సెంటర్, తొర్రూరు బస్టాండ్, మార్వాడీ బజార్, పత్తిపాక రోడ్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మహతి మాట్లాడుతూ... పార్లమెంట్‌లో తొలి తెలంగాణ గిరిజన ఆడబిడ్డగా అడుగు పెట్టిన మా అమ్మ రైల్వేస్టేషన్ల అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. ఆపద సమయాల్లో ప్రజలకు అండగా నిలిచారని, మరోమారు గెలిపించి పార్లమెంట్ పంపాలని కోరారు.


కొండపల్లిగోపాల్‌రావు నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ కవిత కూతురు మహతి


నెల్లికుదురు: ప్రచారంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి

**కొట్లాడే సత్తా బీఆర్‌ఎస్‌కే ఉంది : అంగోత్ బిందు**

బయ్యారం: తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో కొట్లాడే సత్తా బీఆర్‌ఎస్‌కే ఉందని జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు అన్నారు. సోమవారం ఆమె స్థానిక నాయకులతో కలిసి మండలంలోని గౌరారం, వెంకట్రాంపురం, బాలాజీపేట గ్రామాల్లో ఉపాధి కూలీలు, ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులు గెలిస్తేనే ప్రభుత్వం మెడలు వంచి గ్యారెంటీలను అమలు చేయిస్తారని అన్నారు. మానుకోట అభివృద్ధి చెందాలంటే మరోసారి కవితమ్మను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాత గణేశ్, వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, నాయకులు ఏనుగుల ఐలయ్య, అంగోత్ శ్రీకాంత్, లక్ష్మణ్‌నాయక్, రేపాకుల వెంకన్న, బండమీది సంపత్ పాల్గొన్నారు.


డోర్నకల్: బంకట్‌సింగ్ తండాలో ప్రచారం చేస్తున్న నాయకులు

**కవితను గెలిపించాలి**

డోర్నకల్: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని మహబూబాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ అన్నారు. సోమవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని బంకంట్‌సింగ్ తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బోరగల్ల శరత్, పోటు జనార్దన్, హేమచంద్రశేఖర్, నాయకులు మాన్యుపాట్ని, కొత్త వీరన్న, యశోధర్ జైన్, చంటి, రహీం, కందుల మధు, వెంకటమ్మ, విక్కీ, వీరయ్య పాల్గొన్నారు.


ఇనుగుర్తి: వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

**కురవిలో ఇంటింటి ప్రచారం**

కురవి: మహబూబాద్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి కవిత గెలుపు కోసం కురవి మండలం రాజోలు గ్రామంలో మండల అధ్యక్షుడు తోట లాలయ్య స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ షేక్ మస్తాన్, వీరేందర్, రామ్మూర్తి, సత్యనారాయణ, నాగేశ్వరరావు, ఉప్పలయ్య, యాదగిరి, షేక్ సైదుల్, గోపాల్‌రెడ్డి, మేకల మల్లయ్య, రామన్న, వెంకన్న, ఉపేందర్, కమలాకర్ పాల్గొన్నారు. అలాగే నారాయణపురంలో గ్రామ అధ్యక్షుడు చంటి రాజు, నాయకులు వాసు రాజు, ఎంపీటీసీ అర్జున, మాజీ ఉప సర్పంచ్ భాస్కర్, ముఖ్య కార్యకర్తలు, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

**కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మొద్దు**

ఇనుగుర్తి : కాంగ్రెస్, బీజేపీ నాయకుల మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని బీఆర్‌ఎస్ ఇనుగుర్తి గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య అన్నారు. కవిత గెలుపు కోసం మండల కేంద్రంలోని బీసీ కాలనీలో గడపగడపకూ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పింగిళి రజితాశ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ రామ్మూర్తి, ఉపసర్పంచ్ దేవేందర్, ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, నవనందుల శ్రీను, పప్పుల వెంకన్న, రమేశ్ పాల్గొన్నారు.

**కాంగ్రెసోళ్లను నమ్మొద్దు..**

నెల్లికుదురు: ఆరు గ్యారెంటీల్లో ఒక్కటి కూడా సరిగ్గా అమలు చేయని కాంగ్రెసోళ్ల మాయమాటలు నమ్మి మోసపోవద్దని జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి అన్నారు. సోమవారం వారు మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత తరఫున శ్రీరామగిరి, మునిగలవీడు, రావిరాల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి కవితను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేశ్, భూక్యా బాలాజీనాయక్, వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు అనిల్, మాజీ సర్పంచ్‌లు నవీన్‌రావు, బిక్కూనాయక్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**మరిపెడలో..**

మరిపెడ : మరిపెడ మండలం తండాధర్మారం గ్రామంలో సోమవారం బీఆర్‌ఎస్ అభ్యర్థి కవిత తరఫున ఎంపీపీ గుగులోత్ అరుణారాంబాబు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌కు అండగా నిలువాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న పాల్గొన్నారు.

## బీజేపీకి గుణపాఠం చెప్పాలి

మహబూబాబాద్ రూరల్, మే 6 : తొమ్మిది సంవత్సరాల బీజేపీ పాలనలో దేశ భవిష్యత్ ప్రమాదకరంగా మారిందని సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి గుణపాఠం చెప్పాలన్నారు. దేశవ్యాప్తంగా క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ వర్గాలపై హిందుత్వ శక్తులు దాడి చేస్తుంటే మోదీ, అమిత్ షా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్ల వ్యవస్థ పూర్తిగా రద్దవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పూనెం ప్రభాకర్, వీరన్న, వెంకటేశ్వర్లు, పైండ్ల యాకయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రన్న

## ఆలయానికి మైక్‌సెట్ వితరణ

పెద్దవంగర, మే 6 : మండలంలోని గంట్లకుంట గ్రామ హనుమాన్ ఆలయానికి స్థానికుడైన రావుల సత్యనారాయణ రూ.30వేల విలువ చేసే మైక్‌సెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు అశోక్, సోమన్న, రాంబాబు, వెంకన్న, వంశీ, సూర్యప్రకాశ్ పాల్గొన్నారు.


మైక్‌సెట్‌ను అందిస్తున్న గ్రామస్తుడు సత్యనారాయణ

## విద్యుదాఘాతంతో గేదెలు మృతి

ఇనుగుర్తి, మే 6 : విద్యుదాఘాతంతో గేదెలు మృతి చెందిన ఘటన మండలంలోని చిన్నముప్పారంలో సోమవారం ఉదయం జరిగింది. చిన్నముప్పారానికి చెందిన నర్ర వెంకన్న, పెద్దతండాకు చెందిన బానోత్ బీక్యాకు చెందిన గేదెలు మేత మేసుకుంటూ వెళ్లి కరెంటు తీగలకు తగలడంతో మృతిచెందాయి. విద్యుత్‌శాఖ నుంచి తమకు పరిహారం అందించాలని బాధితులు వేడుకున్నారు.

## ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

ఇనుగుర్తి, మే 6 : ప్రశాంత ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య కోరారు. మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో సోమవారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఎవరైనా గొడవలకు దిగితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో కేసముద్రం ఎస్సై వంశీధర్ పాల్గొన్నారు.

## రేపు మోదీ జనసభ

తొర్రూరు, మే 6 : వరంగల్‌లో ఈ నెల 8న బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఓరుగల్లు జనసభకు ప్రధాని నరేంద్రమోదీ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని, సభను విజయవంతం చేయాలని పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ కోరారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని చింతలపల్లి రోడ్డు, రామకృష్ణ థియేటర్ ఏరియాల్లో బూత్ కమిటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజకుమార్, శక్తి కేంద్రం ఇన్‌చార్జి వినయ్‌శర్మ, బూత్ కమిటీ అధ్యక్షుడు నవీన్ పాల్గొన్నారు.

## పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి

బయ్యారం, మే 6: చెక్‌పోస్టుల వద్ద పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలని తహసీల్దార్ సదియా సుల్తానా సూచించారు. సోమవారం ఆమె మండలంలోని నామాలపాడు చెక్‌పోస్టును తనిఖీ చేశారు. విద్యుత్ సౌకర్యం లేక సీసీ కెమెరాలు పనిచేయకపోవడం, తాగునీటి సౌకర్యం లేకపోవడాన్ని గమనించిన తహసీల్దార్ వెంటనే ఏర్పాటు చేయాలని సెక్రటరీని ఆదేశించారు. చెక్‌పోస్టు ఇన్‌చార్జి రామారావు, ఆర్‌ఐ నారాయణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★I, IDA ESURATHNAM (Old Name) R/o. H No.1-9-1431, Deen Dayal Nagar, Hunter Road, Hanumakonda, Warangal-506001. TS. Here by declare that I Have changed my name As **EDA YESU RATHNAM** (New Name) S/o.EDA YOBU

NT-334260

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565


పెద్దనాగారంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

# రుణమాఫీ ఏమైంది?

- తులం బంగారం, రూ.4వేల పింఛన్, మహిళలకు రూ.2500 ఎటుపాయె?
- కాంగ్రెస్ పాలనలో ప్రజలందరికీ కష్టాలే..
- పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి గుణపాఠం చెప్పాలె..
- మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట/దంతాలపల్లి, మే 6 : అధికారంలోకి వచ్చిన వెంటనే గత డిసెంబర్ 9న అమలు చేస్తామన్న రూ.2లక్షల రుణమాఫీ, వంద రోజుల్లోపు అమలు చేస్తామన్న తులం బంగారం, రూ.4వేల పింఛన్, రూ.2500 ఏమయ్యాయని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలందరికీ కష్టాలే మిగిలాయన్నారు. సోమవారం ఆయన మండలంలోని జగ్గుతండా, గోపతండా, పెద్దనాగారం స్టేజీ, అజ్మీరా తండా, పెద్దనాగారం, వస్రంతండా, దంతాలపల్లి మండలంలోని గున్నెపల్లి, రామానుజపురం, వేములపల్లి, దొనకొండ, కుమ్మరికుంట్ల, రేపోణి, లక్ష్మీపురం, వాల్యాతండాల్లో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ కిట్‌ను బంద్ చేసిన కాంగ్రెస్ పార్టీకి మహిళలను ఓటు హక్కు అడిగే హక్కు లేదన్నారు. కౌలు రైతులకు రూ.15వేలు ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందిపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మోసపూరిత హామీలిచ్చి గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి సర్కారుకు పతనం తప్పదన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న కవిత కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నర్సింహులపేటలో మండల అధ్యక్షుడు మైదం దేవేందర్, వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, నెలకుర్తి సత్తిరెడ్డి, నాయకులు వెంకన్న, వెంకట్‌రెడ్డి, లక్ష్మి, హోళీ, వంశీ, లింగ్యా, గోప, సీతారాంనాయక్, రవీందర్‌రెడ్డి, వీరస్వామి, శ్రీను, విక్రమ్, జయపాల్‌రెడ్డి, మహేశ్, నెహ్రూ, వీరన్న, జయపాల్‌రెడ్డి, బాలు, రవి, దంతాలపల్లిలో ఎంపీపీ ఉమామల్లారెడ్డి, మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు, వైస్ ఎంపీపీ పద్మా వెంకన్న, ఎంపీటీసీ వెంకన్న, నాగయ్య, ఉప్పలయ్య, వసంత, శైలజా వెంకట్‌రెడ్డి, సోమ్లానాయక్, నాయకులు మల్లారెడ్డి, కిశోర్‌కుమార్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిక

మహబూబాబాద్, మే 6 : అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి 5వ వార్డుకు చెందిన పలువురు నాయకులు సోమవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. సీనియర్ నాయకుడు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో సుమారు 50 కుటుంబాలు జిల్లా పార్టీకార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, 420 హామీలను ఇకపై నమ్మబోమని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీల్లో కేవలం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు కరెంట్ బిల్లు మినహా వారు చేసిందేమీలేదన్నారు. 5 నెలలు గడిచినా ఆరు గ్యారెంటీలను అమలు చేయలేదనే బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు వెల్లడించారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో ఇమ్మడి మహేందర్, సతీశ్, వెంకన్న, బుచ్చమ్మ, స్వరూప, శైలజ, పద్మ కుటుంబాలు ఉన్నాయి.


అధికార పార్టీ నుంచి బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్న నాయకులు

# సుధీర్‌కుమార్‌ను గెలిపించాలి


తొర్రూరులో సెలూన్ షాప్‌కు వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ అంజయ్య, బీఆర్‌ఎస్ నాయకులు

తొర్రూరు, మే 6 : తొర్రూరు పట్టణంలోని 2, 3, 4, 5, 7, 8, 12, 13, 14వ వార్డుల్లో, మండలంలోని హరిపిరాల, కర్కాల గ్రామాల్లో బీఆర్‌ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించాయి. గడప గడపకూ తిరుగుతూ, బీఆర్‌ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, ముఖ్య నాయకులు డాక్టర్ పానుగోటి సోమేశ్వర్‌రావు, తొర్రూరు పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, తొర్రూరు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కర్కాల గ్రామ ఇన్‌చార్జి ఎస్‌కే అంకూస్, సర్పంచులు, నాయకులు, గ్రామ అధ్యక్షులు కొండ వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ రాజు, ప్రధాన కార్యదర్శి మురళి, వల్లపు లిగన్న, భిక్షపతి, మాజీ ఎంపీటీసీ శ్రీను, తోట మురళి, చంద్రమౌళి, సురేశ్, కర్కాల మాజీ సర్పంచ్ సురేఖ, రాజలిగారెడ్డి, మల్లారెడ్డి, వెంకన్న, యాకయ్య, రాజు, కొమురెల్లి, రాజిరెడ్డి, సైదులు, మహేందర్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

**ఆరు గ్యారెంటీలపై నిలదీయండి**

పెద్దవంగర, మే 6 : ఆరు గ్యారెంటీల పేరుతో మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని గ్రామాల్లో నిలదీయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. సోమవారం మండలంలోని చిట్యాల గ్రామంలో బీఆర్‌ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్ తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉద్యమకారుడు సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు లక్ష్మీనారాయణ, వెంకటేశ్, మహేశ్ పాల్గొన్నారు.


చిట్యాలలో ఇంటింటా ప్రచారంలో బీఆర్‌ఎస్ నేతలు

## ఘనంగా సాహూ మహారాజ్ వర్ధంతి

మహబూబాబాద్ రూరల్, మే 5 : ఛత్రపతి సాహూ మహారాజ్ వర్ధంతిని సోమవారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చాగంటి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సాహూ మహారాజ్ వెనుకబడిన తరగతులకు విద్య, ఉద్యోగాల్లో మొదటిసారిగా రిజర్వేషన్ల కల్పించినట్లు తెలిపారు. పార్నంది రామయ్య, వీరూనాయక్, భద్రు, రామకృష్ణ, శ్రీనివాస్, రవీందర్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మహేశ్

## 'రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తే మట్టిలో కలుపుతం'

తొర్రూరు, మే 6: రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను మార్చాలని చూస్తే మట్టిలో కలుపుతామని మాల మహానాడు మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేశ్ అన్నారు. జాతీయ మాల మహానాడు తొర్రూరు పట్టణ అధ్యక్షుడు గార అనిల్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను మారుస్తామని అహంకారంగా బీజేపీ ప్రకటించడం సిగ్గుచేటన్నారు. కులమతాలకతీతంగా సకల జనులు ఏకమై పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు ద్వారా బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు. బీజేపీకి అధికారం ఇస్తే జీవించే హక్కు, మాట్లాడే హక్కును కోల్పోతామన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగంగా ప్రకటిస్తున్న బీజేపీ నుంచి రాజ్యాంగాన్ని రక్షించడమే దళితుల ఎజెండాగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ అధ్యక్షుడు గొడిశాల నవీన్, మండల అధ్యక్షుడు అనపర్తి నాగేశ్, డివిజన్ నాయకులు ఎనమాల రాకేశ్, రాయపల్లి రవి, ఎనమాల అంజయ్య, శ్రీనివాస్, ధర్మయ్య, పద్మయ్య పాల్గొన్నారు.

## రూ.3లక్షల పరిహారం అందించాలి

మరిపెడ, మే 6 : మున్సిపల్ కేంద్రంలోని 13వ వార్డులో ఆదివారం రాత్రి ఉస్మాన్ పాషా ఇంట్లో పిడుగుపడి ముగ్గురికి ప్రాణపాయం తప్పింది. కానీ, ఇంట్లో ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులు ధ్వంసమై రూ.3లక్షల నష్టం వాటిల్లింది. సోమవారం బాధిత కుటుంబాన్ని రాష్ట్ర బీఆర్‌ఎస్ నాయకుడు గుడిపూడి నవీన్‌రావు ఓదార్చారు. ప్రకృతి విపత్తుగా గుర్తించి బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.3లక్షల పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. రామడుగు అచ్చుత్‌రావు, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు పరశురాములు, నాగమణి శ్రీనివాస్‌రెడ్డి, చింతల వెంకటేశ్వర్లు, కురవి మధు, రమేశ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.


బాధిత కుటుంబాన్ని పరామర్శించి పండ్లు అందజేస్తున్న నవీన్‌రావు

## రూ.లక్షా 67వేల నగదు పట్టివేత

మహబూబాబాద్ రూరల్, మే 6 : ఎలాంటి ఆధారాలు లేకుండా పట్టుబడిన రూ.లక్షా 67వేల నగదును సోమవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టౌన్ సీఐ దేవేందర్ కథనం ప్రకారం.. పట్టణంలోని ముకుంద థియేటర్ వద్ద ఎస్సై శివ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. వీరభద్ర రెస్టారెంట్ కౌంటర్ మేనేజర్ సముద్రాల శ్రీనివాస్ తన స్కూటీలో రూ.లక్షా67వేల నగదును తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

పెద్దవంగర, మే 6 : అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని కొరిపెల్లి గ్రామంలో సోమవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన తాళ్లపెల్లి నవీన్ (35) గ్రామంలో మామిడి కాయలు తెంపేందుకు వెళ్లి ఇంటికి వచ్చాడు. ఆ తర్వాత ఏం జరిగిందో కానీ, ఇంట్లోని నీటి సంపులో మృతిచెంది ఉన్నాడు. స్థానికులు గమనించి మృతదేహాన్ని బయటికి తీశారు. ఫిట్స్ లేదా విద్యుత్ షాక్‌తో మృతిచెంది ఉంటాడని స్థానికులు తెలిపారు. అతడికి భార్య స్వప్న, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎస్సై మహేశ్ ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చిన్నగూడూరులో హోమ్ ఓటింగ్

చిన్నగూడూరు, మే 6 : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం అధికారులు హోం ఓటింగ్ నిర్వహించారు. మండలంలో 47 మంది వయోవృద్ధులు, 44 మంది దివ్యాంగులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పకడ్బందీ ఏర్పాట్ల నడుమ హోం ఓటింగ్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

## పాడె మోసి.. సానుభూతి తెలిపి..


పాడె మోస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

తొర్రూరు, మే 6: తొర్రూరు మండలం గుర్తూరు గ్రామానికి చెందిన ఈదునూరి వీరయ్య కుమారుడు సందీప్(26) రోడ్డు ప్రమాదంలో గాయపడి దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందారు. సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. పాడె మోసి కన్నీటి పర్యంతమయ్యారు.

## వ్యవసాయ బావిలో పడి ఒకరి మృతి

నెల్లికుదురు, మే 6 : ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి ఒకరు మృతి చెందిన ఘటన మండలంలో సోమవారం జరిగింది. ఎస్సై క్రాంతికిరణ్ కథనం ప్రకారం.. మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామానికి చెందిన చింతకుంట్ల సోమయ్య(70) ఆదివారం సాయంత్రం గ్రామ శివారులోని వ్యవసాయ బావి వద్దకు స్నానం చేయడానికి వెళ్లాడు. రాత్రయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వ్యవసాయ బావి వద్దకు వెళ్లి చూడగా సోమయ్య దుస్తులు బావి ఒడ్డున ఉన్నాయి. అనుమానంతో బావిలో వెతకగా సోమయ్య మృతదేహం దొరికింది. అతడి కొడుకు ఉపేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.